# స్థానిక సమస్యలపై గాజువాకలో 07.03.2025న నిరసన

**ఆస్తి పన్ను రద్దు చేసి, పాత పద్ధతిలో ఇంటిపన్నునే కొనసాగించాలని, స్మార్ట్ మీటర్లు బిగించరాదని, బస్ షెల్టర్లు నిర్మించాలని, అన్నీ వార్డుల్లోనూ రైతు బజార్లను ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్లతో గాజువాకలో మార్చి 07, 2025 వ తేదీన నిరసన ప్రదర్శన నిర్వహించి, జోనల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు.**






**VISAKHAPATNAM APARTMENT RESIDENTS' WELFARE ASSOCIATION (VARWA)** (Regd. No. 1319/2005)

**GREATER VISAKHA RESIDENT COLONY ASSOCIATIONS' FEDERATION (NIVAS)** (Regd. No. 501/2011)

**GAJUWAKA ZONE**

Hon'ble President : Dr. RAMESH KUMAR.

President : B.A. TRIPADHA SWAMY

K.KIREETAM. Gen. Secretary :

Treasurer : L.BANGARU NADU.

తేది: 07-03-2025

గౌరవనీయులైన కమీషనర్ గారికి,
జివిఎంసి 6వ జోన్, గాజువాక,
విశాఖపట్నం.

అయ్యా!

గాజువాక నగరంలో కోలనీ సంక్షేమ సంఘాల తరఫున వార్వా, నివాస్ ప్రతినిధులము వ్రాయుచున్న విన్నపములు....

1. నగరంలో నివసిస్తున్న ప్రజలపై పెనుభారం మోపుతున్న "ఆస్తిపన్ను" రద్దుచేసి, "ఇంటి అద్దే విలువపై ఇంటి పన్నును" పునరుద్ధరించాలని.

2. విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు మరియు పాత మీటర్ల స్థానంలో స్మార్ట్ మీటర్లు తప్పనిసరి చేయటం వలన నగర ప్రజలపై అధిక భారము పడుచున్నది. ఇప్పటికే అరకొర సౌకర్యములతో నగర ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారు. స్మార్ట్‌మీటర్లు రద్దుచేసి, సర్దుబాటు ఛార్జీలు మాఫీ చేయాలని కోరుతున్నాము.

3. గాజువాక ప్రాంతంలో పాత గాజువాక కూడలి దగ్గర, మరియు కొత్త గాజువాక కూడలి దగ్గర సబ్-వే ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి.

4. పాత గాజువాక జంక్షన్ నుండి కనీసం అగనంపూడి వరకు, ఇరు ప్రక్కల సేర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని,

5. గాజువాక హౌస్ కమిటీ పరిధిలో ఉన్న గృహ యజమానులు గృహ నిర్మాణల కొసం ప్లాన్ అప్రూవల్ కొరకు గతంలో అప్లై చేసివున్నారు. దీని నిమిత్తము గవర్నమెంట్ ఫీజులు చెల్లించి అనుమతిపొంది నిర్మాణం చేసి యున్నారు. **"మీ ల్యాండ్ క్లీరెన్సు లేదని"** కారణం చెప్పి ఫైనల్ ప్లాన్ నిరాకరించారు. ఇప్పుడు లాండ్ క్లీరెన్సు అయిపోయిన వారందరికి ఫైనల్ అప్రూల్ ఇచ్చి, ఫెనాల్టీ రద్దు చేయవలసిందిగా కోరుచున్నాము.

అలాగే ఫెనాల్టీ అంటే ఒక్కసారే ఉంటుంది. కాని ఇప్పుడు జీవితాంతం కట్టవలసి వస్తుందని ప్రజలు అందోళన చెందుతున్నారు. దీనిని రద్దు చేయాలి.

6. తోకాడలో సమైక్య అపార్ట్మెంట్‌కు కుంచుమాంబ కాలనీ నుంచి అప్రోచ్ రోడ్డు ఏర్పాటు చేసి, ఇరుప్రక్కల మురుగు కాలువలు నిర్మించాలని.

7. అదే విధంగా గంగవరం పోర్టు వాయు కాలుష్యము వలన గాజువాక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుచూ అనారోగ్యం సమస్యలు ఎదుర్కొంటున్నారు. నివారణ కొరకు తగుచర్యలు తీసుకోవాలి.

8. 71వ వార్డులో శ్రీనగర్ నుండి సుందరయ్య కాలనీ వెళ్లేమార్గంలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన రైతుబజారు ఒక దశాబ్దం కావస్తుంది. ఇది శిథిలావస్థకు వచ్చుచున్నది. దీనిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి. అలాగే మరిన్ని చోట్ల రైతుబజారు నిర్మించాలని కొరుచున్నాం.

9. పాత గాజువాక, కొత్త గాజువాక, శ్రీనగర్ జంక్షన్‌లో వున్న బస్‌స్టాపుల్లో షెల్టర్లు నిర్మించాలి.

ధన్యవాదములు

07/03/25
Receipt Clerk / Despatch Clerk
Gajuwaka Zone, GVMC

B.A. Tripadha

అధ్యక్షులు
9440429430

K.Kireetam
ప్రధాన కార్యాదర్శి
837475529

